క్లుప్తంగా

రేపటి నుంచి పొదిలిలో ఎన్నికల ప్రచారం



ముఖ్య నాయకులతో చర్చిస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: పొదిలిలో బుధవారం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. సోమవారం రాత్రి పొదిలి–దర్శి రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో చర్చించారు. ఉదయం 8 గంటలకు మార్కాపురం అడ్డరోడ్డు వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి ప్రచారం ప్రారంభిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు. అనంతరం ఎంపీటీసీ మాజీ సభ్యుడు బందీసాహెబ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ముస్లిం మైదానానికి రూ.5 లక్షలు మంజూరు



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న ముస్లింలు

దర్శి: జిల్లా పరిషత్ నిధుల ద్వారా కురిచేడు మండలం కల్లూరులో ముస్లిం మైదానానికి రూ.5 లక్షలు కేటాయించడంపై కల్లూరు ముస్లింలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞలు తెలిపారు. షేక్ మౌలాలి, షేక్ మీరావలి, షేక్ హుస్సేన్ ఇతర ముస్లింలు సోమవారం శివప్రసాద్‌రెడ్డిని దర్శిలో కలసి దుశ్శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ఎం బాషా, ముస్లిం సొసైటీ నియోజకవర్గ అధ్యక్షుడు సౌదాగర్ రహమ్‌తుల్లా, హఫీజ్, జిలానీ, మౌలాలి, పెద్ద మధింసా, మీరా సాహెబ్, నసరుద్దీన్, మీరావలి, ఫరీద్, జాన్‌భాషా, సర్దారర్, ఖాశిం, వలి, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

ఆర్ఎంపీపై దాడి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని నల్లబండ బజారులో ఆర్ఎంపీగా పనిచేస్తున్న మండేలాపై ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడి గాయపరచిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఓ ప్రైవేటు పాఠశాలలో ఫేర్‌వెల్ ఫంక్షన్ సందర్భంగా పాట కచేరి కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో అక్కడున్న ముగ్గురు వ్యక్తులతో మండేలాకు ఘర్షణ జరిగింది. మండేలాపై వారు ముగ్గురు దాడికి పాల్పడగా, గాయపడిన మండేలాను చికిత్స నిమిత్తం పట్టణంలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అక్రమ మద్యం సీజ్

బేస్తవారిపేట: మండలంలోని గంటాపురం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు. గ్రామంలో తనిఖీలు నిర్వహించగా, ఓ దుకాణంలో 52 క్వార్టర్ బాటిల్స్ ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకుని దుకాణ యజమానిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

చలివేంద్రం.. అభినందనీయం

మార్కాపురం: మార్కాపురం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీశైల దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలు, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ డాక్టర్ చప్పిడి కనకదుర్గ అన్నారు. సోమవారం ఆమె పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్‌తో కలిసి మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. సంక్షేమ సంఘ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డిని అభినందించారు. కౌన్సిలర్లు దొడ్డ భాగ్యలక్ష్మి, వనజాక్షి చెన్నారెడ్డి, హెచ్ఎం చంద్రశేఖర్‌రెడ్డి, కంది ప్రమీలారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు టి.వెంకటరామిరెడ్డి, కె.రమణారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, బట్టగిరి శివారెడ్డి, జీసిహెచ్ వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, రావి చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



సిద్ధం సభ పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 10వ తేదీ మేదరమెట్ల వద్ద నిర్వహించనున్న సిద్ధం సభను జయప్రదం చేద్దామని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ సమన్వయ కర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు రోడ్డులో గల అతిథి గృహంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకులతో కలిసి సిద్ధం సభ వాల్‌పోస్టర్లను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి ప్రతి కార్యకర్త సిద్ధం సభకు తరలిరావాలని, ఆ బాధ్యత నాయకులు తీసుకోవాలని కోరారు. 25 వేల మంది సభకు తరలివచ్చేలా సమాయత్తం కావాలన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులను పెద్ద ఎత్తున తరలించి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడి భుజస్కంధాలపై ఉందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిద్ధం సభ గురించి తెలియజేయాలన్నారు. పార్టీ అభివృద్ధి కార్యకర్తల చేతుల్లోనే ఉందన్నారు. కార్యకర్తలు సైనికులుగా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిద్దామన్నారు. అందరం కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ ఓబులరావు, వైస్ చైర్మన్ ఆర్.డి.రామకృష్ణ, కంభం ఎంపీపీ తులసమ్మ, అర్ధవీడు ఎంపీపీ వెంకట్రావు, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ ఆర్యవైశ్య విభాగం నాయకుడు, మాజీ సర్పంచి శివాపురం సురేంద్ర కుమార్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కోటా నరసింహులు, బాదం గోపాల్, బేస్తవారిపేట జెడ్పీటీసీ వెంకటరాజు, కొమరోలు జెడ్పీటీసీ వెంకటనాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు పగడాల రంగస్వామి, కావేటి ఈశ్వర్‌నాయుడు, నంద్యాల బాలుయాదవ్, చెదుళ్ల రమణారెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా, పక్కన ఎంపీపీ, జెడ్పీటీసీ

మార్కాపురం: ఈ నెల 10వ తేదీన మేదరమెట్ల వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం మార్కాపురంలోని తన స్వగృహంలో తర్లుపాడు మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. మార్కాపురం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు సిద్ధం సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఎన్నికలకు సమాయత్తం కావడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. నాలుగేళ్ల పది నెలల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి సిఫార్సు లేకుండా సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు సజావుగా అందించారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని రాంబాబు విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలందరూ విభేదాలు వీడి ఐకమత్యంగా పార్టీ విజయానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, వార్డు మెంబర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు, సిద్ధం సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు రామిరెడ్డి, ఎంపీటీసీలు తిరుపతిరెడ్డి, పార్వతీ రమేష్‌రెడ్డి, అంకయ్య, మండలంలోని సర్పంచ్‌లు రమణారెడ్డి, జి.వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, వరాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: పేద ప్రజల అభ్యున్నతే జగనన్న ధ్యేయమని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని ఆదిమూర్తిపల్లె గ్రామంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు పర్యటించి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాగార్జునరెడ్డిని గజమాలతో సత్కరించి పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. మన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మనమంతా ఏకం కావాలన్నారు. గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారం కోసం మెరుగైన పరిపాలన అందించాలనే మంచి ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థలను సీఎం అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పులి రామక్రిష్టారెడ్డి, వెంకటరామిరెడ్డి, భూమా నరసింహారెడ్డి, పీరారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగరాజు రెడ్డి, రామక్రిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆదిమూర్తిపల్లెలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ

నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజం

- మాటపై నిలబడే వ్యక్తి సీఎం వైఎస్ జగన్
- దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి కుటుంబం

దర్శి: దొంగ హామీలిచ్చి ప్రజలను నమ్మించి మోసం చేయడమే చంద్రబాబు నైజం...ఇచ్చిన మాటకు కట్టుబడి మాటపై నిలబడే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో మన ఊరు మనశివన్న కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి నందినీలకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలిచే అవకాశం లేక చంద్రబాబు అబద్ధపు హామీలతో మళ్లీ ప్రజలకు ముందుకు వస్తున్నారన్నారు. ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మేలు జరిగితేనే ఓటు వేయండని ధైర్యంగా అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ నవరత్నాల పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. 2014 ఎన్నికల్లో ఒక్క హామీని అమలు చేయని చంద్రబాబు..మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నాడన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, కౌన్సిలర్లు మేడం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, తుళ్లూరి బాబురావు, జగన్నాథం మోహన్‌బాబు, పెద్దిరెడ్డి నారాయణమ్మ, నారాయణరెడ్డి, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ షకీలా అమీన్‌బాషా, ఎంపీపీ సుధాఅచ్చయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నెడ్‌కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ విమల రామకృష్ణ, ఎంపీటీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బండిగోపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మారం శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీరెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి, ఆర్ భాస్కర్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు(దొనకొండ): రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేశారని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని గంగదొనకొండలో మన ఊరు మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. తొలుత జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, కన్వీనర్ యన్నాబత్తుల సుబ్బయ్య, సర్పంచ్ ఏ.రామలక్ష్మమ్మ, ఎంపీటీసీ గండి అంకమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్, గంగయ్య, పోతిరెడ్డి నాగిరెడ్డి, జెడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ, జేసీఎస్ కన్వీనర్ ఏరువ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ అరుణ, నుసుం ప్రతాప రెడ్డి, బి.వెంకటనర్సయ్య, వీరగంధం కోటయ్య, కాకర్ల క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంగదొనకొండలో మాట్లాడుతున్న శివప్రసాద్‌రెడ్డి

‘అన్నా’ విజయానికి కృషి చేయండి

- వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఏపీఐఐసీ చైర్మన్ జంకె



జంకెను సన్మానిస్తున్న తర్లుపాడు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు

తర్లుపాడు: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే అన్నా రాంబాబును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని, ఆయన విజయానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి సూచించారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు సోమవారం జంకెను ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకుల యోగక్షేమాలు తెలుసుకున్న జంకె.. జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ కె.సుజాత, చెన్నకేశవులు, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, ఎంపీటీసీలు రమేష్‌రెడ్డి, అంకయ్య, తిరుపతిరెడ్డి, అంకమ్మ, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు కె.సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు గంటా వెంకటరెడ్డి, పి.వరాలు, గుమ్మా రాజేంద్రప్రసాద్, మీరయ్య, తిరుమల బాలసుబ్బమ్మ, దాసు శిరీష, రమణయ్య, ఆంజనేయులు, పార్టీ నాయకులు మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మందా కొండారెడ్డి, వెన్నా సత్యనారాయణరెడ్డి, గంగరాజు, ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదలందరికీ న్యాయం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



పట్టాలు పంపిణీ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

కురిచేడు(దర్శి): పేదలందరికీ న్యాయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమవుతుందని రాష్ట్రంలో 30 లక్షలకు పైగా పట్టాలు ఇచ్చి నిరూపించారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. కురిచేడు మండలానికి చెందిన 467 మందికి స్థలం పట్టాలు వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు పేదల పాలిట వరాలని చెప్పారు. పేదల సొంతింటి కల నిజం చేయడంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవానికి ఉచితంగా స్థలం, రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్‌తో పాటు ఇళ్లు కట్టుకునే వారికి రూ. 2.70 లక్షలు వరకు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఏవీ సుధాకర్, ఎంపీడీఓ సీతారామయ్య, ఈఓఆర్డీ ప్రసాద్, జెడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పోతిరెడ్డి నాగిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, గోగులమూడి లింగారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని దీవించండి

- సీఎం వైఎస్ జగన్ పాలనలోనే పేదలకు మేలు
- ఫ్యాను గుర్తుపై ఓటేసి మద్దతివ్వాలని ఎమ్మెల్యే అన్నా విజ్ఞప్తి
- మార్కాపురం టౌన్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం



సంక్షేమ లబ్ధి పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా, పక్కన కృష్ణ, ఇస్మాయిల్ తదితరులు

మార్కాపురం: సంక్షేమ పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధికి అండగా నిలిచిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోమారు దీవించాలని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీ ఆర్పీ దగ్గర ఉన్న 12, 14 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నాకు గడప గడపలో ఘన స్వాగతం లభించింది. సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వారు ఎమ్మెల్యేతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. జగనన సంక్షేమ పథకాలు పేదలకు శ్రీరామ రక్షగా నిలిచాయన్నారు. రైతు భరోసా అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, నాడు నేడు, ఆసరా, చేదోడు, జగనన్న తోడు తదితర పథకాలు పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉపయోగపడ్డాయన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. తాను అందరివాడిననీ, అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నా రాంబాబు స్పష్టం చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు తమ ఉనికి చాటుకోవడానికి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు షెహ్లా ఫాతిమా, దొడ్డ భాగ్యలక్ష్మి, బుశ్శెట్టి నాగేశ్వరరావు, హర్షిత, అమీరుల్లాఖాన్, కరీంసా, సుంకయ్య, కంది ప్రమీలా రెడ్డి, ఉస్మాన్, డాక్టర్ మక్బుల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

త్రిశూలేశ్వరునిగా నిర్మమహేశ్వర స్వామి



ప్రత్యేకాలంకరణలో స్వామివారు

పొదిలి రూరల్: పొదిలిలో దక్షిణకాశీగా పేరుగాంచి శివాలయంలో కొలువైన పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి వారు సోమవారం త్రిశూలేశ్వర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహోత్సవాల్లో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. ఉభయదాతలు శింగంశెట్టి శేషయ్య, కంకణాల వెంకటేశ్వర్లు, బొగ్గవరపు వెంకట సుబ్బారావు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.

ఎస్సీకాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి

బేస్తవారిపేట: స్థానిక ఎస్సీకాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మాలమహానాడు నాయకుడు దార్ల ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దళితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు అర్హులైన వారికి ఇళ్ల స్థల పట్టాలు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో గుల్లచిన్నసుబ్బయ్య పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

తాళ్లూరు(ముండ్లమూరు): కంది సాగు చేసిన రైతులు పంటను రైతు భరోసా కేంద్రాల పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని బొద్దికూరపాడు, నాగంబొట్లపాలెం గ్రామాల్లో కందుల కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్‌లో 1445 ఎకరాల్లో కంది సాగు చేశారన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందజేస్తామన్నారు. సొసైటీ సీఈఓ శ్రీనివాసరెడ్డి, వీఏఏలు అజ్మీర్, రైతులు పాల్గొన్నారు. ముండ్లమూరు మండలంలోని పెద ఉల్లగల్లులో కందుల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్యతో కలిసి ఏఓ ఫరూక్ ప్రారంభించారు. క్వింటాకి రూ.9,391 చెల్లిస్తామన్నారు. సొసైటీ అధ్యక్షుడు కె.వెంకటరెడ్డి, డైరెక్టర్ జిల్లెలమూడి శివయ్య, సీఈఓ కేవీవీ నరసయ్య, వీఏఏ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసిన సీఎం జగన్

- యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



మాట్లాడుతున్న తాటిపత్రి చంద్రశేఖర్

పెద్దదోర్నాల: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పశ్చిమ ప్రాంత వాసుల చిరకాల స్వప్నమని అది మరో రెండు రోజుల్లో నిజం కాబోతుందని యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ కొనియాడారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేసేందుకు మండల కేంద్రంలోని కొత్తూరు వద్దకు రానున్న నేపథ్యంలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డిలతో కలిసి ఆయన ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల 6వ తేదీకి సాకారం అయ్యే సమయం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. బీడు భూముల్లో కృష్ణా జలాలను పారించేలా చేసిన అపర భగీరథుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అమిరెడ్డి రామిరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, మాజీ ఎంఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్, యక్కంటి రమావెంకటేశ్వరరెడ్డి, ఆరవీడు కన్వీనర్ పి కృష్టారెడ్డి, జెడ్పీటీసీ యేరువ చలమారెడ్డి, పవన్‌కుమార్, బాలకాశయ్య, తిరుపతిరావు, గాలెయ్య, పిక్కిలి కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

సహకరించండి.. సదా తోడుగా ఉంటా..

- పార్టీ నేతల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం రూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన విజయానికి సహకరించాలని రిటైర్డు ఉద్యోగులు, పార్టీ కౌన్సిలర్లను ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. సోమవారం సాయంత్రం విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆయన మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలుంటే వెంటనే చెప్పాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, సంఘ నాయకులు పాలెం చెంచయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, పత్తి వెంగన్న, వెంకటరెడ్డి, పీఆర్‌కే, తదితరులు పాల్గొని సన్మానించారు. కాగా 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు వార్డు ప్రజలు ఎమ్మెల్యే రాంబాబును ఆయన నివాసంలో కలిశారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, రహ్మతుల్లా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.